తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
04 జనవరి 2025
పేజీలు : 08

## వైఎస్సార్ విజన్ ఉన్న గొప్ప నాయకుడు



- వైఎస్సార్ హయాంలో సంగారెడ్డికి ఐఐటి వచ్చింది
- తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతామంటూ ప్రకటన
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 3, (జనంసాక్షి):** దేశ ప్రగతిలో ఐఐటిలది కీలక పాత్ర అని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటితో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు.

మిగతా 10లో..

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు
- టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 3, (జనంసాక్షి):** కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని, అదిశగా రేవంత్ సర్కార్ ముందుకుసాగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టిపిటిఎఫ్ జిల్లా కార్యా లయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలను నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నియోజ కవర్గానికి ఒకటి స్థాపిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు పెంచిందన్నారు. మరోవైపు హాస్టల్ విద్యార్థులకు సైతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. పేద విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, టీపీటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు సంగయ్య, హిరలాల్, శ్రీనివాస్ రెడ్డీ, ప్రభాకర్, రమేష్, సాయిబాబా, యాదగిరి, రాజయ్య, భాగ్యలక్ష్మి, సంగీత, స్వప్నశ్రీ, నసిరోద్దీన్, నాగరాజు, పీర్ సింగ్, కొమ్మ శ్రీనివాస్, వాసు, సుదీర్ రెడ్డీ, శివరాంలు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి




**సదాశివపేట, జనవరి 3, (జనంసాక్షి):**

పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు విద్యను అందించడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. విద్య వల్లే వ్యక్తి జీవితం మహోన్నత జీవితంగా మారుతుందని పేర్కొన్నారు. సావిత్రి బాయి పులే జయంతి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, మహేష్, నిలోపత్తి రెడ్డి, సుజాత, సంతోషి, మంజుల, కే విజయలక్ష్మి, లలిత, ఎస్ విజయలక్ష్మి, పావని, నిఖిత, షాజియా సుల్తానా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేరేడుగంవాసులు నిరాశ చెందవద్దు

- మంత్రి జూపల్లి కృష్ణారావు

**మఖ్తల్, జనవరి 03, (జనంసాక్షి):** నేరేడ్ గం వాసులు నిరాశ చెందవద్దని, తొందరలోనే గ్రామంలోని అన్ని కుటుంబాలకు 200 గజాల ఇళ్ల ప్లాట్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. శనివారం మక్తల్ మండలంలోని ముం పు గ్రామాలైన భూత్పూర్, నేరేడుగం గ్రామాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తో కలిసి మంత్రి పరిశీలించారు. నేరేడుగం గ్రామానికి వచ్చిన మంత్రి గ్రామంలో కూలిపోయిన ఇంటిని చూశారు. భూత్పూర్ ముంపు గ్రామంలో పరిస్థితి హీనాతి హీనంగా ఉందని, అలాగే నేరేడుగంకు వస్తుంటే రహదారి కూడా భయంకరంగా ఉందని చెప్పారు. 2013 భూసేకరణ చట్టం ప్రకా రం స్థలల కేటాయింపు జరుగుతుందని, గ్రామస్తులు ఎవరు ఆందోళన చెం దవద్దని, భయపడాల్సిన అవసరం లేదని గ్రామస్తులకు ఈ సందర్భంగా మంత్రి ధైర్యం చెప్పారు. అంతకు ముందు మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సంగం బండ జలాశయాన్ని సందర్శించా రు. జలాశయ గేట్లను పరిశీలించారు. తుప్పు పట్టిన జలాశయ గేట్లకు మర మ్మతులు చేసి, పెయింట్ వేయాలని, మాన్యువల్‌గా కాకుండా ఆటోమె టిగ్‌గా గేట్లు ఎత్తేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అలాగే భూత్పూరు, నేరేడుగం ముంపు గ్రామాల ప్రజలకు 200 గజాల ఇండ్ల తలాల పంపిణీ సంబంధించి భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఫోన్ చేసి ఆదేశించారు.

## విద్యార్థుల కంటి చూపుపై ఎంఈఓ ప్రత్యేక శ్రద్ధ

- కంటి వైద్య నిపుణులతో చర్చలు
- ఎంఈఓను అభినందించిన తల్లిదండ్రులు



**చిన్నశంకరంపేట, జనవరి 3, (జనంసాక్షి):** పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఓ ఎంఈఓ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు... పాఠశాల పిల్లలే తన సొంత పిల్లలుగా... వారిలో దృష్టిలోపం లేకుంటే బాగా చదువగలుగుతారని ఆమె పలు కంటి దవఖాన డాక్టర్లతో చర్చలు జరిపారు. ఆమె ఆశయానికి అను గుణంగా దవాఖాన యాజమాన్యాలు స్పందించాయి. వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా చిన్న శంకరం పేట ఎంఈఓ పుష్ప వేణి పాఠశాలల పర్యవేక్షణలో విద్యా ర్థిని విద్యార్థులకు దృష్టిలోపమున్నట్టు పసిగట్టారు. ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిర్జాపల్లి ఉన్నత పాఠశాల, చందంపేట ఉన్నత పాఠశాల, కామారం తండా, మీర్జాపల్లి స్టేషన్ తదితర ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలున్న విద్యా ర్థులకు కళ్ల అద్దాలు ఇవ్వడంతో పాటు, ఇంకా ఎక్కువగా సమస్య ఉన్న విద్యారు ర్థులకు కంటి దవాఖా నకు వెళ్ళవలసిందిగా సూచించారు. విద్యార్థులకు ఎటు వంటి కంటి సమస్య ఉన్నాగాని వారి హాస్పిటల్ కు వెళ్తే ఉచితంగా వైద్యం అందిస్తామని ఎల్వి ప్రసాద్ హాస్పిటల్, ఎమ్మెస్ రెడ్డి లయన్స్ డాక్టర్స్ బృందం తెలిపారు. కామారం రాజ్యాతాండ లంబాడి తండ పాఠశాల, మిర్జాపల్లి ప్రాథ మిక పాఠశాల, మిర్జాపల్లి స్టేషన్ ప్రాథమిక పాఠశాల, మిర్జాపల్లి హైస్కూల్, చందంపేట ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందంపేట నందు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. తమ పిల్లలకు కంటి చికిత్సలు చేయిస్తున్న ఎంఈఓను పిల్లల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి : మండల ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో



**శ్రీరంగాపూర్, జనవరి 3, (జనంసాక్షి):** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బీసీ నాయకులు, అన్ని కులాల పెద్దలు పాల్గొని పూలమాలలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగాచదువుల తల్లి, స్త్రీ సాధికార, సౌమ్య శీలి, రచయిత్రి, సమాజ అసమానతల నిర్మూలన కార్యదర్శి, మాత సావిత్రిబాయి పూలే జన్మదినం జనవరి 3న శ్రీరంగాపురం ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తికి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1847 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభిం చింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే గారి సతీమణిగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. సంఘసంస్కర్త, పీడిత ప్రజలు ఆశాజ్యోతి, ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెక్చరర్ జె .కురుమూర్తి, మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండ ల మాజీ ఎంపీపీ పృధ్విరాజ్ మాజీ సర్పంచ్ ఆర్ వెంకటస్వామి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు బీసీ ఫెడరేషన్ పెబ్బేరు మండల కన్వీనర్, శివకుమార్ నాయుడు బిజెపి మాజీ మండల అధ్యక్షులు బి. వెంకటస్వామి, కంబల్లాపురం అశోక్ కుమార్ రెడ్డికంబల్లాపురం మాజీ ఎంపీటీసీ ఎలస్వామిఫర్టిలైజర్ యాజమాని రామచంద్రయ్యలు పాల్గొని పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎస్సి ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బహుజన రమేష్, శ్రీరంగాపురం మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె.పర్వతాలు, పట్టణ కన్వీనర్ కె.చంద్రయ్య, మండల సెక్టార్ కన్వీనర్ ఆశన్న, పట్టణ పట్టణం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షు లు కే రవికుమార్, ఎస్ చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు పర్వతాలు, శ్రీరంగాపురం యువకులు, పెద్దలు, ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మాత సావిత్రిబాయి పూలే గారి జయంతిని ఘనంగా విజయవంతం చేయడం జరిగింది.

# గజగట్లపల్లిలో గ్రామ సభ



**చిన్న శంకరంపేట్, జనవరి 3, (జనంసాక్షి):** గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మీ ప్రవీణ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ 2025-26 అంచనా బడ్జెట్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 95% పూర్తి అయిందని 5% మిగిలిన వారు శనివారం లోపల నమోదు చేసుకోగలరని పంచాయతీ కార్యదర్శి సంతోష్ తెలిపారు. గ్రామంలోని ఇతర గ్రామ సమస్యలపైన చర్చించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ సీఏ శేఖర్, మధు సత్తయ్య శ్రీహరి సిద్ధిరాములు కిష్టయ్య శ్యామయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



**కల్వకుర్తి, జనవరి 3, (జనంసాక్షి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చాల గ్రామ మాజీ సర్పంచ్ దేశం సునీత వెంక రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలోని అణగారిన వర్గాలకు అందరికీ పాఠశాలలు స్థాపించి విద్యను అందించింది అని పేర్కొన్నారు. సమాజంలో స్త్రీ పురుష కుల మత వర్గ బేధాలు లేకుండా అందరూ విద్యను అందించింది అని సమ సమాజ నిర్మాణం కోసం ఆమె కృషి అమోఘమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు అందరూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్ విద్యార్థులకు పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వట్టేపు కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ మధన్ పంతులు, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ రంగయ్య, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగమయ్య, కంకల శ్రీశైలం, సత్యపాల్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టేపు, కిషోర్ , గణేష్ అంజి, సాయిరాం, జంగమయ్య, తాజుద్దీన్, నరేంద్ర చారి, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి

- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జనవరి 03, (జనంసాక్షి):** దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ప్రసిద్ధి గాంచిన సావిత్రీబాయి పూలే మహనీయురాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్వర్యంలో సావిత్రీబాయి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అప్పట్లో సమాజంలో కొనసాగుతున్న మూఢ నమ్మకాలు, సామాజిక రుగ్మతలు, నిరక్షరాస్యత, ఆగ్రహా నికి గురైన ఆమె ముఖ్యంగా మహిళలు చదువుకోరాదన్న అగ్రవర్ణాల వైఖరి ఆమెను తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందన్నారు. అందుకే సావిత్రీబాయి తన భర్త జ్యోతీరావు పూలే సహకారంతో పట్టుదలతో చదువుకొని ఉపాధ్యాయురాలి వృత్తిని సవాల్ గా స్వీకరించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు సర్దార్ ఖాన్, ఇమ్రాన్, జానంపేట శ్రీనివాసులు, రవికుమార్, కుమ్మరి రామస్వామి, తోట శ్రీను, సురేశ్, కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**కృష్ణ, జనవరి 03, (జనంసాక్షి):** కృష్ణ మండలంలో ప్రభుత్వం ప్రతిషాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతున్నది. శుక్రవారం మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ జానయ్య, సర్వే నిర్వహించారు. వెంటనే ఇళ్ల సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి రఘుస్వామి, సి. తిమ్మరాజు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

- బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



**కొమురవెల్లి, జనవరి 03, (జనంసాక్షి):** వేచరేణి గ్రామానికి చెందిన కావ్యకి ప్రభుత్వం నుంచి మంజూర్కైన 18000/- రూపాయల, ముఖ్యమంత్రి సహాయ నిధి(సీయంఆర్యాఫ్) చెక్కును వారి కుటుంబ సభ్యునికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం వచ్చేలా సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వాములపల్లి కనకచారీ, గొల్లపల్లి ఆంజనేయులు, పోతుగంటి కొంరెల్లి, దొడ్ల బిక్షపతి, పోతుగంటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాజం కోసం పనిచేయాలి : కళావతమ్మ



**వనపర్తి టౌన్, జనవరి 03, (జనంసాక్షి):** సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఈ కళావతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఆఫీసులో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళావతమ్మ మాట్లాడుతూ.. 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళా టీచర్‌గా చదువులు చెప్పారన్నారు. 20 పాఠశాలలు స్థాపించి దళితులు బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. స్త్రీ విద్య ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందని భావించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించటం హర్షనీయమన్నారు. సిపిఐ జిల్లా నేత గోపాలకృష్ణ సావిత్రిబాయి పూలే చరిత్రను వివరించారు. వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్ శిరీష, నాయకులు జయశ్రీ, శ్రీదేవి, జ్యోతి, నాగమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, శ్రీహరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణం అభివృద్ధి చెందే విధంగా కృషి చేసిన మహనీయురాలు

- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు • కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, జనవరి 3, (జనంసాక్షి):** సమాజ నిర్మాణ అభివృద్ధి చెందే విధంగా కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే చైతన్య కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వా జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## మహిళా లోకానికి వెలుగునిచ్చిన మహిళ సావిత్రిబాయి పూలే : ఏపిఎం బుచ్చన్న



**వీపనగండ్ల, జనవరి 3, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఎం బుచ్చన్న మాట్లాడుతూ. అణగారిన ప్రజల, మహిళల విద్య అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళల జీవితంలో వెలుగును తీసుకొచ్చిన గొప్ప మహిళ అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ప్రతి మహిళకు ఆదర్శం అని, తన జీవితాన్ని మహిళల విద్యాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి సుక్కు శ్యామల, సీసీలు వీరయ్య, మాదవస్వామి, అకౌంటెంట్ అంకె శ్రీలత, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ కుమార్, వివిధ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**మక్తల్, జనవరి 03, (జనంసాక్షి):** సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

### కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

**కల్వకుర్తి, జనవరి 3, (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## మహిళ లోకానికి సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే

- మహిళా ఉపాధ్యాయినిలకు సముచిత గౌరవం
- సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన తెలంగాణ సర్కార్
- మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించి గౌరవించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 03, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని, జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కాంప్లెక్స్ లెవెల్ టీఎల్ఎం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళా ఉపాధ్యాయినిలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. వివిధ పాఠ శాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు అందరూ చదువుతోపాటు ఆటపాటలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు మహిళా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాస్తున్న పత్రిక జనంసాక్షి

- క్యాలెండర్ ఆవిష్కరించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఉర్కొండ, జనవరి 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ కరాటే అసోసియేషన్ అధ్య క్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సమస్యల పరిష్కరించు టకు వారధిగా ఉంటూ వార్తలు రాయడం అభినందనీయం అన్నారు. జనంసాక్షి పత్రిక అన్ని రంగాల్లో ముందుండి ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు రాజకీయ పార్టీల సర్వేలలో నిజానిజాలు బయట పెట్టేది జనంసాక్షి పత్రికనే అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సర్వేలో జనంసాక్షి చేసిన సర్వే ఆదారంగానే ఫలితాలు వచ్చాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనంసాక్షి మరింత పేరు ప్రఖ్యాతలు దక్కుతాయని మండల జనంసాక్షి రిపోర్టర్ జహంగీర్ మియాకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కలిమిచర్ల గోపాల్ గుప్తా, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, తిరుపతయ్య, కానుగుల బుచ్చయ్య, కొమ్ము శీను, సందీప్, గోపీ, మల్లేష్, రాజేందర్ గౌడ్, బ్రహ్మచారి, లక్ష్మణ్ గౌడ్, రేపాని శ్రీను, పరశురాములు, వెంకటేష్, సురేష్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే మహిళలకు స్ఫూర్తిదాయకం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్
- చేర్యాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చేర్యాల, జనవరి 3, (జనంసాక్షి):** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి యువత, మహిళలకు స్ఫూర్తిదాయకమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు యువతకు స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, పల్లా సీతారామయ్య, గడ్డి పరమేష్, గదరాజు మమత, చామంతుల నిర్మల, పేర్క అనుష, పల్లెల అరుణ, పాకాల పోషవ్వ, దుద్దేల స్వరూప, తమ్మల ఇస్తారి, కొలిపాక శ్రీరాములు, గదరాజు భిక్షపతి, కాలియ యాదవ్వ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కోహెడ, జనవరి 03, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు ప్రముఖ అంబేద్కర్ వాది మంద మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త వలస సుభాష్ చంద్రబోస్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టరేట్ వేల్పుల శంకర్, ఖమ్మం వెంకటేశం, గోవిందు సురేష్, వేల్పుల మహేష్, చింతకింది శంకర్, పిల్లి నరసయ్య, యాద అశోక్, నరాల శ్రీకాంత్, రామకృష్ణ, మెట్ల శంకర్, డప్పు దశరథం, వేముల శ్రీని వాస్, ఎండి చాంద్ పాషా, బుక్క ప్రకాష్, పోతరాజు జమున, డప్పు భాగ్య, మెట్ల భాగ్య, మమత, వనిత, పోతరాజు ప్రకాష్, పెరిక భూపాల్, మెట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం

- 110 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం
- ఎండు గంజాయి విలువ రూ. 30 లక్షల
- కారుతోపాటు గంజాయి స్వాధీనం
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 03, (జనంసాక్షి):** మాదక దవ్యాలు, గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ హెచ్చరించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ. టి-నాబ్, సంగారెడ్డి జిల్లా పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసులు నిర్వహించిన మెగా వెహికిల్ చెక్కింగ్‌లో సుమారు 30లక్షల విలువ గల 110 కిలోల నిషేధిత ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారు జామున జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివలింగం, టౌన్ ఎస్సై కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావ్, చిరాగ్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి, సబ్-డివిజన్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ శివారులో గల పాత ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో యన్.హెచ్.65 బై పాస్ రోడ్డు పై మెగా వెహికిల్ చెక్కింగ్ చేస్తుండగా హైదరాబాద్ నుండి ముంబై వైపు వెళ్తున్న కారు నెంబర్ ఎంహెచ్ 43 ఎక్స్ 47 96 నంబరు గల వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించగా కార్ డ్రైవర్ తన కారును ఆపకుండా పారిపోతూ కొద్ది దూరం వెళ్ళి కారును వదిలి వెళ్లినట్లు తెలిపారు. కారులో నుంచి ముగ్గురు వ్యక్తులు పారిపోగా, ఇద్దరు వ్యక్తులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన వారిలో మహమ్మద్ అక్బర్(22) శాంతినగర్, జహీరాబాద్. మహమ్మద్ సల్మాన్ (24) శాంతినగర్, జహీరాబాద్. పారిపోయిన వారిలో వీరి అన్న ఇస్మాయిల్ అతని అనుచరులు మహబూబ్, రజాక్‌లు ఉన్నారని వివరించారు. ఇద్దరు వ్యక్తులను పట్టుకోని వారి వద్ద నుంచి 27-ప్యాకెట్లు గంజాయి ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఒక్కొక్క ప్యాకెట్‌లో సుమారు 4-కిలోలు ఎండు గంజాయి ఉన్నట్లు తెలిపారు పై వ్యక్తుల నుండి రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని, జహీరాబాద్ టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా టి-నాబ్ నెంబర్ 8712656777కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినంచారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, టి- నాబ్ డియస్పి పుష్పన్ కుమార్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, ప్రసాద్ రావ్ సిబ్బంది ఉన్నారు.

# కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ కురుమలకే ఇవ్వాలి

- కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు



**చేర్యాల, జనవరి 03, (జనంసాక్షి):** కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ కురుమ కులస్తులకే కేటాయించాలని కురుమ సంఘం రాష్ట్ర నాయ కులు ఒగ్గు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్ర వారం విలేకరు లతో మాట్లాడుతూ.. కురుమ కులస్తుల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్, డైరెక్టర్ పదవులు కురుమలకే ఇవ్వాల్సింది పోయి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప రెడ్డి జనాభా ప్రాతి పదికన తక్కువ జనాభా గలిగిన ఓకే సామా జిక వర్గానికి చెందిన వారికి కట్టబెడుతూ కురుమల ఆత్మగౌర వాన్ని దెబ్బతీస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యా యాలు కురుమలకు ఇచ్చి న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం స్పం దించి కురుమలకు చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్లను నియమించి తమ కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కురుమలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శప్రాయం

- కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు సాదుల పవన్ కుమార్



**నంగునూరు, జనవరి 3, (జనంసాక్షి):** మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎండి ఇమ్రాన్, సాదుల పవన్ కుమార్ పూలమాలవేసి ఘననివాళుల అర్పించారు. స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకా రిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేకు ఘననివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు.

# మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి సావిత్రిబాయి పూలే

- ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



**ఉర్కొండ, జనవరి 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే మహిళ అభ్యున్నతి కోసం విశేషమైన కృషి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాఠశాల మహిళ ఉపాధ్యాయులను సత్కరించారు.

# సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం



**మల్దకల్, డిసెంబర్ 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘసంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయుని, రచయిత సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవంను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని, ఆదర్శనీయమని కొనియాడారు. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి,ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె,తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేశారని,ఆమె ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిని తెలిపారు.

# జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన

- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు • కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, జనవరి 3, (జనంసాక్షి):** జనంసాక్షి తెలుగు దినపత్రిక 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ న్యూస్ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే విధంగా కృషి చేస్తున్న జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం శుభదాయకం అన్నారు. ఎన్నికల సమయంలో జిల్లా కేంద్రంలో, తాలూక కేంద్రంలో, మండలాలలో, గ్రామాలలో సర్వేలు చేసి గెలుపోటములను డిసైడ్ చేసే పత్రిక జనంసాక్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజినేపల్లి జనంసాక్షి రిపోర్టర్ సుదర్శన్, సూర్య రిపోర్టర్ మస్కూరి బంగారయ్య, ఆంధ్రప్రభ రిపోర్టర్ విజయ్, ఎస్సై శ్రీనివాసులు, నాయకులు తిరుపతయ్య, వెంకటస్వామి, అమృత్ రెడ్డి, శంకర్, కత్తి ఈశ్వర్, సైదులు, రవి, బుచ్చన్న, నజీర్, మిద్దె సూరి, తదితరులున్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య

**ఉర్కొండ, జనవరి 3, (జనంసాక్షి):** ఈరోజు ఊర్కొండపేట, జకినాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను సందర్శించడం జరిగింది. ఈ రెండు నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు కూడా నాటడం జరిగింది. మండల పరిధిలోని మిగిలిన అన్ని నర్సరీలలో సీడ్స్ డిబ్లింగ్ పూర్తిచేయుటకు ఆదేశించడం జరిగింది. అలాగే ఈ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న తీరును పరిశీలించడం, సూపర్ చెక్ చేయడం జరిగింది. ఈ సందర్శనలో నర్సింహా (ఏపీవో), పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, ముస్తఫా, క్షేత్ర సహాయకులు పాల్గొనడం జరిగింది.



# ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్‌ను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్



**హుస్నాబాద్, జనవరి 03, (జనంసాక్షి):** హుస్నాబాద్ పట్టణములోని సెప్టిక్ ట్యాంకుల నుండి తీసిన స్లెడ్జ్‌ను ఎరువుగా మార్చే ఎఫ్ఎస్‌టిపి ప్లాంట్‌ను శుక్రవారం హుస్నాబాద్ పురపాలక సంఘ కమిషనర్ టీ మల్లికార్జున్ పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేసుకోవాలని, సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ కోసం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లను సంప్రదించాలని, ఎరువును మొక్కలకు వాడుకోవచ్చని, రీసైక్లింగ్ అయినా తరువాత వచ్చిన వాటర్‌ను మొక్కలకు వాడుకోవచ్చని తెలిపారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, ప్లాంట్ ఆపరేటర్ రాకేష్ ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం



**జోగిపేట, జనవరి 03, (జనంసాక్షి):** మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని జోగి పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డిబి. నాగభూషణం అన్నారు. జోగిపేట మున్సిపల్ పట్టణంలోని హనుమన్ చౌరస్తా వద్ద శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# డిఈఓపై చర్యలు తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల పిర్యాదు



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో ఈనెల 3,4 తేదిన రెండు చిట్టెం. నర్సి రెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజీలో నిర్వహించే జిల్లా స్థాయి ఇన్స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్ర మానికి జిల్లా ఎమ్మెల్యేలను ఆహ్వానిం చకుండా, ప్రోటోకాల్ కు విరుద్ధంగా స్టేజ్ పై ఏర్పాటు చేసిన బ్యానర్లపై ముఖ్యమంత్రి, జిల్లా ఎమ్మెల్యేల ఫోటోలు ముద్రించకుండా తీవ్రంగా అవమాన పర్చిన నారా యణపేట జిల్లా విద్యాశాఖ అధికారి, ఆశాఖ సి బ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రోట్కోల్ పాటించకుండా ప్రజాప్రతిని ధులను తీవ్రంగా అవమానించడం జరిగింద న్నారు. సాక్షాత్తు మన జిల్లా వాసి అయినా ముఖ్య మంత్రి గారే స్వయంగా విద్యా శాఖను నిర్వహి స్తున్నారని అలాం టి ముఖ్యమంత్రి, ఫోటోను స్టేజి బ్యానర్లలో వేయకుండ అవమానించరన్నారు. గత నెలలోనే ఇది వరకు ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమం అని వార్య కారణాల వల్ల వాయిదా పడిం దని తిరిగి ఈనెల 3,4 తేదీల్లో మళ్ళీ నిర్వహిస్తు న్న కార్యక్రమం గురించి జిల్లా ఎమ్మెల్యే లకు ఎటు వంటి సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమం నిర్వ హించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. ఒక పక్కన జిల్లాలో అందరికీ విద్య అం దించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎమ్మె ల్యేలు పట్టుదలగా విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే, జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు మాత్రం అందు కు విరుద్ధంగా ఉందని, జిల్లాకు చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు వ్యవహారిస్తున్నారన్నారు. జిల్లాలో చాలా మంది ఉపాధ్యాయులు ప్రవేట్ పాఠ శాలలు, ఫైనాన్స్‌లు, చిట్టీలు నడుపుతూ పాఠశాల లకు డుమ్మాలు కొడుతున్నట్లు తమ దగ్గర సమా చారం ఉందని ఆరోపించారు. త్వరలో ఎమ్మెల్యేతో కలిసి ముఖ్య మంత్రికి పేట జిల్లా విద్యాశాఖలో జరుగు తున్న తతంగాన్ని వారి దృష్టికి తీసుకెళ్తా మన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విద్యా శాఖ పై పూర్తి స్థాయిలో ద్రుష్టి సారించి, విద్యాశాఖను గాడిలో పెట్టాలని అదేవిధంగా ప్రోట్కోల్ పాటించ కుండా అవమాన పరిచిన బాద్యుల పై పూర్తి విచా రణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి వెంకటేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## బెజవాడ కనక దుర్గమ్మ సేవలో ఎంపీ డికె.అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఆంధ్రప్రదేశ్ విజయవా డలో కనక దుర్గమ్మ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపీ డికె.అరుణ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎంపికి ఆలయ అర్చకులు అఖండ స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయం తర్వాత రావాలనుకున్నామని, మధ్య లో వరదలు, వాతావరణ సమస్యల వల్ల కొంత ఆలస్యమైందని అన్నా రు. అమ్మవారి కృపతో తెలుగు రాష్ట్రాలు,దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకున్ననని తెలిపారు.

## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, జనవరి 3, (జనంసాక్షి):** కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వంలో మంజూరు చేసిన 10 కోట్ల టియుఎఫ్ఐడిఎస్ నిధులలో భాగంగా 8వ వార్డులో శిశుమందిర్ విద్యాలయం ముందు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు ముజ్జు, మరోజు మధు, బాలయ్య, శేఖర్, ఖాదర్, గోపాల్, సూరి, నగేష్ గౌడ్, బస్వయ్య, పడకంటి శివ, మొహ్మద్, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మదనాపురం మండలంలో సావిత్రీబాయి జయంతి వేడుకలు

- ఎంఈఓ శేక్ ఫరూక్ హుసేన్



**వనపర్తి, జనవరి 03, (జనంసాక్షి):** మహిళల జీవితాల్లో అక్షర జ్యో తులు వెలిగించిన మహనీయురాలు సావిత్రీబాయి జయంతి శుక్రవా రం మదనాపురం మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా జరిగా యని స్థానిక మండల విద్యాధికారి శేక్ ఫరూక్ హుసేన్ తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

**మాగనూర్, జనవరి 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.



## లోకపల్లి లక్ష్మమ్మను దర్శించుకున్న డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి దంపతులు

- ఘనంగా సన్మానించి ఆలయ కమిటీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట కేంద్రానికి సమీపంలో ఉన్న ఆధ్యాత్మిక చారిత్రక దివ్య క్షేత్రలో కాయపల్లి సంస్థానంలో రావిచెట్టులో వెలిసిన లక్ష్మమ్మ మాతను డాక్టర్ ఏ రాజ్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట జిల్లా ప్రాంతంలో భీష్మరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అందులో భాగంగా వారి సేవలను గుర్తించి, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్, రీసర్చ్ యూనివర్సిటీ చెన్నయ్ డాక్టరేట్ ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈ ఆలయ అభివృద్ధికి తమ వంతు సేవ ఎప్పటికి ఉంటుం దని భీష్మరాజ్ ఫౌండేషన్ 2025 వ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ను ను దేవాలయంలో ఫౌండేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు జగదీష్,భాస్కర్ రెడ్డి,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలు

- ఆతెలంగాణ తొలి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భాన మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం


**శ్రీరంగాపూర్, జనవరి 3, (జనంసాక్షి):** శ్రీమతి సావిత్రి భాయి పూలే గారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యాన మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా, ఆనాటి సమాజాన్ని పట్టి పీడించిన సామాజిక రుగ్మతలపై పోరాటాన్ని సల్పిన నేతగా శ్రీమతి సావిత్రి భాయి పూలే గారి పోరాటాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.



# నీ ఆలయ శిఖరం ఎప్పుడు పూర్తయ్యేను గోవిందా

- 6 లక్షల నిధులు మంజూరై రెండేళ్లు పూర్తి
- నిద్ర వీడని అధికారులు
- ఆలయ చరిత్ర ఘనం...అధికారుల తీరు హీనం
- వెంటనే పూర్తి చేయాలని శ్రీవారి భక్తుల వినతి

**కృష్ణ, జనవరి 03, (జనంసాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ స్వయం భూ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం నేడు కనీస సౌకర్యాలు కరువయి భక్తులు అవస్థలు పడుతు న్నారు. నీ ఆలయ శిఖరం ఎప్పుడు పూర్తి అవుతుం దో నికే తెలియాలని గోవిందుడా అంటూ నిట్టూరు స్తూన్నారు.2023 జనవరి నెలలో దేవా లయానికి గర్భగుడి శిఖర గోపురం, నిర్మాణా పనులు కోసం ఆరు లక్షల రూపాయలు నిధులు విడుదల అయ్యా యి, అలాగే ఆలయ పై కప్పు చేత్తు మరమ్మతు పనులు కోసం రెండు లక్షల రూపాయల నిధులు విడుదల అయ్యాయి. కానీ నిధులు విడుదల అయ్యి రెండు సంవత్సరాలు గడిచినా అధికారుల నిర్లక్ష్యం తో పనులు ప్రారంభం కాక పోవడం నిర్లక్ష్యానికి నిలువు టెత్తు నిదర్శనంగా నిలిచిందని శ్రీ వారి భక్తులు వాపోతున్నారు. పనులు చేపట్టేందుకు టెం డర్లు సైతం నిర్వహించారు. ఇప్పటి వరకు శిఖరం, గోపురం, ఇంక బెస్ మెంట్ దగ్గరే కొనసాగు తుండడం విశేషం, అయితే ఎంత దారుణమంటే ఆలయానికి ఆదాయం ఉంది. ఆలయానికి సకల సదుపాయాలున్నాయి. నిర్మాణం పనులకు ఏది కావాలన్నా ఖనిజ సంపద కలిగి ఉన్నాయి. అయిన కూడ పాడుబడిన ఆలయం కన్న దారుణంగా అధికారులు వ్యవారిస్తు న్నారనీ విమర్శి స్తున్నారు, దేవాదాయ శాఖ అధికారులు కనీసం ఒక్కటి కూడా బాధ్యతగా నిర్వహించడం లేదని వాపోతున్నారు. కేవలం డబ్బులను తీసుకెళ్లే దానికి మాత్రమే బాధ్యతగా వ్యవరిస్తున్నారన్న ఆరోప ణలు ఉన్నాయి. అధికారులు ఉన్న లేకున్నా ఒక్కటిగానే ఉడడంతో ఎవరు అడిగే వారు లేక దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నిరేతు న్నట్లు వ్యవరిస్తున్నరనీ విమర్శి స్తున్నారు. అధికారులు ఇప్పటికైనా శిఖరం పను లు, చేత్తు మర మ్మతు పనులు చేపట్టి సౌక ర్యాలను కల్పిం చాలని భక్తులు కోరుతున్నారు. దీనిపై,, దేవాదాయ శాఖ అధికారులు ఈఓ శ్యామ్ సుందర్ వివరణ ఇస్తూ మరమ్మతు పనులు, గోపు రం పనులు నెమ్మదిగా, నడుస్తున్నాయని తెలిపారు. దానికి కావాల్సిన మెటీరియల్స్, సమయానికి దొరకడం లేదని తెలిపారు. మంజూరు అయిన 6 లక్షల నిధులు సరిపోవని పూర్తి కావడానికి 20 లక్షలు అవసరం అవుతాయని అన్నారు. అందుకే పనులు నిదానంగా సాగుతున్నాయని అన్నారు.



# పెబ్బేరు అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**పెబ్బేరు, జనవరి 3, (జనంసాక్షి):** పెబ్బేరు పుర పాలక పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులను అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో మొదటగా పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీను వాసులు సందర్శించారు. అక్కడ బిల్డింగ్ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న మున్సిపల్ నూతన షట్టర్ కాంప్లెక్స్ యొక్క పూర్తి వివరాలను వెల్లడించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న నూతన వెజ్ మార్కెట్‌ను సందర్శించి కాంపౌండ్ చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంబించారు. అందులో భాగంగా మార్కెట్ కాంపౌండ్ చుట్టూ పచ్చదనం ఉండలనే ఉద్దేశంతో వివిధ రకాల మొక్కలు వెదురు, బొంగు, బొగణ విల, గన్నేరు, సపోట, నందివర్ధనం, ఖర్జూర, మందారం, పారిజాతం లాంటి మొక్కలను మొత్తం కలిపి 1500 వరకు నాటే కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ పార్వతిదేవి, చిన్న ఎల్లరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ గారు, స్థానిక వైద్య అధికారి హరినాథ్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అనిల్ కుమార్, జూనియర్ మార్కెట్ సూపర్ వైజర్ నిరంజనమ్మ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లినీ సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కృష్ణ, జనవరి 03, (జనంసాక్షి):** మక్తల్‌లో జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావును కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. మండలంలో నెలకొన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని మంత్రిని కోరారు.

## పేటలో ఘనంగా అయ్యప్ప స్వామి 33వ మహా పడిపూజ



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేటజిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్‌లో గల శ్రీ శబరి పీఠం అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాల నుంచి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని భారం భావి నుండి. కలశము. పూర్ణం పుష్కలం గురుస్వా ముల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుర వీధుల గుండా స్వాములు ఊరేగిం పుగా వెళ్లి బసవన్న దేవాలయం దగ్గర వైభవంగా అయ్యప్ప స్వామి పదినెట్టాంబటికి పడిపూజ నిర్వహించరు. స్వామివారికి నెయ్యి ఆభిషేకం పుష్పాభి షేకం ప్రత్యేకంగా కాంచనా భిషేకం డబ్బులతో అభిషేకించి పూజలో ప్రత్యేకంగా భక్తులను ఆకట్టుకున్నరు. ఈ కార్యక్రమంలో కర్ణాటక తెలంగాణ స్వాములు పాల్గొన్నారు. శబరిపీఠం స్వామి దేవాలయం ఆవరణలో గణపతి గుడి నిర్మాణానికి ప్రము ఖ వ్యాపారవేత రాజ్ కుమార్ రెడ్డి ఐదు లక్షల పదహారు వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. గురుస్వాములు అప్పి గురుస్వామి కాకర్ల భీమయ్య గురు స్వామి జంగిటి వెంకటేష్, రవి స్వామీ, కిషోర్ గౌడ్, శిరి బొంబాయి బాలాజీ, బాబు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయికి ఘన నివాళి



**కృష్ణ, జనవరి 03 (జనంసాక్షి):** సావిత్రి భాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కృష్ణ మండలం ముడుమాల గ్రామ పాఠశాలలో సావిత్రి భాయి పూలేకి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించి, మహిళా ఉపాధ్యాయినీలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ప్రధానోపాధ్యాయులు డి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే ఆశయ బాటలో నడవాలి

- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి
- ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 3, (జనంసాక్షి):** సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అధికారికంగా నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి సంధర్భంగా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమెకిచ్చిన ఘనమైన నివాళి అని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

# పెబ్బేరులో బాలకృష్ణ అభిమానుల సమావేశం



**పెబ్బేరు, జనవరి 3, (జనంసాక్షి):** పెబ్బేరు మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర టాకీస్‌లో శుక్రవారం పెబ్బేరు పట్టణ నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అధ్యక్షులు కటామోని రాఘవందర్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎన్. బి. కే. అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు బలప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా టీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్, ఎన్ బి కే అభిమానులుగా ఉండి రాజకీయ ప్రవేశం చేసినట్లు చెప్పారు ఎన్ని రకాల పాత్రలో నటించి తెలుగుప్రజల గుండెలో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారు. బాలకృష్ణ అభినమాన సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బాలప్ప మాట్లాడుతూ బాలకృష్ణ అభిమాన సంఘం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహించారు .గత కరోనా సమయంలో అలంపూర్ లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. సంకంత్రి పండుగ సందర్బంగా ముందస్తుగా "డాక్ మహారాజ్ "చిత్రం విజయవంతం కావాలని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు వాకిటి బాలరాజ్, సితార తిరుమలేష్, రాంబాబు, సత్యనారాయన, నర్సింహా, శ్రీరామ్, పరమేష్, అంజి, సోడా రాజు, ఎల్లాస్వామి, వీరస్వామి, సత్యనారాయన పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సన్మానించిన ఆనంద్ గౌడ్



**మాగనూర్, జనవరి 3, (జనంసాక్షి):** మక్తల్ మార్కెట్ కమిటీలో మాగనూరు మండలానికి సంబంధించిన ఇద్దరు డైరెక్టర్లు శంకర్ లింగం, బాలప్ప శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మా గనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు శివరామిరెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి

- అణగారిన వర్గాల ఆశాజ్యోతి

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** తొలి తరం ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘన నివాళులు. అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో నారాయణపేట అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళుల అర్పించారు. తాయప్ప నాయకులు దుబాయ్ కృష్ణ రవి హనుమంతు రవి రమేష్ సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.



# నేటి తరానికి స్ఫూర్తిదాయకం సావిత్రిబాయి పూలే

- ఘనంగా సావిత్రి బాయి పూలే 194 వ జన్మ దిన వేడుకలు



**అచ్చంపేట, జనవరి 3, (జనంసాక్షి):** నియోజకవర్గ పరిధిలోని బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు యువతకు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొండనాగుల ప్రిన్సిపల్ సైదులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించినారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు శేఖర్, శోభారాణి, శైలజ, అనిత, సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, లైబ్రేరియన్ సయ్యద్, అధ్యాపకులు భార్గవి, శ్రీను, మల్లేష్, కృష్ణ, సత్యం, రమేష్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# 22వ రోజు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

• వివిధ సంఘాల మద్దతు

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శుక్రవారం నాటికి 22వ రోజు చేరింది జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సమ్మె శిబిరంలో దేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు నివాళులర్పించి ఆమె ఖ్యాతిని పొగిడారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జాక్ అధ్యక్షుడు ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సమ్మెను నీరుగార్చడానికి కొంతమంది అధికారులు ప్రభుత్వానికి తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు తక్కువ వేతనంతో గత రెండు శతాబ్దాలుగా పనులు చేస్తున్నారని మేము అడిగేది గొంతెమ్మ కోరికలు కావు అని అన్నారు. మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే దాంట్లో ప్రభుత్వం మాకు సహకరిస్తుందని మాకు ప్రభుత్వం పై పూర్తి నమ్మకం ఉందని అని అన్నారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణ రెడ్డి సమగ్ర ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన సావిత్రిబాయి పూలే

• జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, జనవరి 3, (జనంసాక్షి):** భవిష్యత్తు తరాల కోసం తమ జీవితాలను త్యాగం చేసి మహిళల విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని, సావిత్రిబాయి పూలే జయంతి జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

• సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సిబిఎం టెస్ట్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో శుక్రవారం స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డాక్టర్ చిక్కుడు అనురాధ సిబిఎం ట్రస్ట్ చైర్పర్సన్ ఆదేశాల మేరకు సావిత్రి బాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పునుంతల మండలంలోని వివిధ జడ్పీ హైస్కూల్, కస్తూర్బా గాంధీ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## తొలి తరం ఉపాధ్యాయురాలికి ఘనంగా నివాళి



**మల్దకల్, జనవరి 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యునిట్‌ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ మహిళల హక్కులపై పితృ వ్యవస్థ పై ,వితంతు వ్యవస్థ పై మహిళా అక్షరాస్యలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు

• జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిన ప్రభుత్వం

**శ్రీరంగాపూర్, జనవరి 3, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వము సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడమైనది. దీనిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరంగాపూర్ నందు ఘనంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించిన మహిళ సావిత్రిబాయి పూలే

• ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి



**వీపనగండ్ల, జనవరి 3, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలను పాఠశాల సిబ్బంది విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

**కల్వరాల గ్రామంలో**

కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు సాయిలత, గీతాంజలి ఉపాధ్యాయురాలను శాలువా ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో జితేందర్ గౌడ్, సుక్కు శేఖర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారత మొదటి పంతులమ్మ జయంతి వేడుకలు



**నర్వ, జనవరి 3, (జనంసాక్షి):** నర్వ మండల పరిధిలో శ్రీపూరం గ్రామంలో నిన్న తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,పూలె దంపతుల చిత్ర పటలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

**ఉర్కొండ, జనవరి 3, (జనంసాక్షి):** మండలంలోని ఊర్కొండపేట, జకినాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. ఈ రెండు నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు కూడా నాటడం జరిగింది. మండల పరిధిలోని మిగిలిన అన్ని నర్సరీలలో సీడ్స్ డిబ్లింగ్ పూర్తిచేయుటకు ఆదేశించడం జరిగింది. అలాగే ఈ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న తీరును పరిశీలించడం, సూపర్ చెక్ చేయడం జరిగింది. నర్సింహా(ఏపీవో), పంచాయతీ కార్యదర్శులు ఇబ్రహీం, ముస్తఫా, పాల్గొనడం జరిగింది.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణకు సన్మానం



**కల్వకుర్తి, జనవరి 3, (జనంసాక్షి):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా శుక్రవారం ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ బాధ్యతలు హైదరాబాదు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణను, వైస్ ప్రెసిడెంట్ సిద్ధ సూర్యప్రకాశరావును సెక్రటరీ ట్రెజరర్ లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రామకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణను, జిల్లా వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ను సత్కరించారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవలో ఆర్యవైశ్య మహాసభ సహకారం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పేర్కొన్నారు. క్లబ్ ఇంటర్నే షనల్ మాజీ అధ్యక్షులు సుదర్శన్ యాదనాగేశ్వరరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసి డెంట్ జూలూరు రమేష్ బాబు, హకీమ్, హరికృష్ణ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవు

• వాహనాదారులకు అవగాహన కల్పించిన డీటీఓ బి.మానస.

**వనపర్తి క్రైమ్, జనవరి 03, (జనంసాక్షి):** భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని జిల్లా రవాణా శాఖ అధికారిణి బి.మానస అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం డిటీఓ కార్యాలయం వద్ద వాహన దారులకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. వాహనదారులు గమనించాలని,ఈ నెల 31వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఉంటాయని డీటీఓ. మానస సూచించారు.



## అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- బండి లక్ష్మీపతి డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి




**నాగర్ కర్నూల్ ఆర్సీ, జనవరి 3, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరి చేరడం లేదు భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది. సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తున్నది తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్షత దోపిడీ పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి జనవరి 5,6,7,తేదీలలో హైదరాబాదు నగరంలో జరిగే అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం రెండవ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నలోని బిజెపి పదేండ్ల పరిపాలనలో దేశం సరిహద్దులో ఉద్రిక్తతలు దేశంలోపల మతవిద్వేషాలు గ్రామాల్లో కుల గర్షణలు మినహా బిజెపి దళితులకు చేసిన మేలు ఏమి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగా శ్రీను, వెంకటస్వామి, శివశంకర్, కే రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాతా సావిత్రి బాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

- బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 3, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద శుక్రవారం భహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో మాతా సావిత్రి బాయి పూలే గారి 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షులు న్యాయవాది బోనాసి రాంచందర్ మాట్లాడుతూ ఆనాడు దేశంలో ఉన్న వివక్ష, అసమానతలకు, మూఢత్వానికి వ్యతిరేఖంగా అసమాన పోరాటం జరిగిన గొప్ప యోధురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**పాలెం జనవరి 3, (జనంసాక్షి):** బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల లో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.



## ముఖ్య మాదిరి ప్రశ్నల పుస్తకాన్ని పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య

**వీపనగండ్ల, జనవరి 3, (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థుల కోసం ముఖ్య మాదిరి ప్రశ్న పుస్తకాన్ని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మా మిత్రుడు వసుంధర జూనియర్ కళాశాల చైర్మన్ జ్యోతి వర్ధన్ రెడ్డి ఈ ముఖ్య ప్రశ్న పుస్తకాలను ఇవ్వడానికి ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా తల్లి దండ్రుల ఆశయాలకు, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను ఏకగ్రతతో శ్రద్ధతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ గౌడ్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు మండల నూతన కమిటీ ఎన్నిక



**మల్దకల్, జనవరి 3, (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళామండలి మండల నూతన కమిటీ ఎన్నిక సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళామండలి జిల్లా అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ హాజరయ్యారు. ఈ సమావేశంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మండల నూతన కళామండలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళామండలి జిల్లా అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున ఫిబ్రవరి 7వ తేదీన అంబేద్కర్ సచివాలయం ముందు భారీ ఎత్తున చేపట్టబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కళామండలి మండల అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ మద్దెలబండ తిమ్మన్న మాదిగ, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, యువరాజు, ప్రధాన కార్యదర్శి బతుకమ్మ, మోషన్న, ప్రచార కార్యదర్శి ఏసన్న, మద్దరాజు, సహాయ కార్యదర్శి దేవదాస్, తాయన్న, కోశాధికారి అమరవాయి రాజు, వెంకటన్న, స్వామిదాస్, హనుమంతు, గౌరవ అధ్యక్షులుగా ఎర్రన్న మాదిగ, బుడ్డన్న, సలహాదారునిగా అమృత రాజు, దేవన్న, మల్లేష్, అమరవాయి సామేలు, కర్రెన్న ఎన్నికయ్యారు.జిల్లా సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్కూర్ భాస్కర్ మాదిగ, తిమ్మన్న మాదిగ, మల్దకల్ బద్రి, సత్యన్న, కృష్ణ, ఉపేంద్ర రాజు,బాబు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పట్టుదలతో సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి



**మల్దకల్, జనవరి 3, (జనంసాక్షి):** మండల పరిధిలోని విఠలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు తేజ సింహనాయుడు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పెన్నులు విద్యార్థులకు అందజేశారు.తేజ సింహనాయుడు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేషాద్రి నాయుడు మాట్లాడుతూ అబ్బాయి జయంతి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం రెండు మూడు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్సిల్ ఇవ్వడంతో పాటు పరీక్ష ఫలితాలు తర్వాత పాఠశాలలో ఫస్ట్, సెకండ్లకు నగదు బహుమతి ఇస్తామన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పట్టుదలతో చదవాలన్నారు. తేజ సింహా నాయుడు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేషాద్రి నాయుడు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కమిటీని డైరెక్టర్‌ని సన్మానించిన కరాటే విద్యార్థులు



**మఖ్తల్, జనవరి 03, (జనంసాక్షి):** మక్తల్ పట్టణంలో మార్కెట్ యార్డ్ కమిటీని డైరెక్టర్‌గా ఎన్నికైన కరాటే మాస్టర్ శాలం బిన్ ఉమర్‌ను కరాటే మాస్టర్స్, కరాటే విద్యార్థులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మాట్లాడుతూ నన్ను డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు మక్తల్ డాక్టర్ శ్రీహరికి, మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డికి, కరెక్ట్ మాస్టర్స్ విద్యార్థులు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. మక్తల్ డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్‌కి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మక్తల్ కరాటే మెయిన్ క్లాస్ నందు వారికి శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే క్లబ్ చీఫ్ ఎగ్జామినర్, అమ్రేష్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కే. అంజన్న ప్రసాద్, పాల్గొన్నారు.

## మానవతా విలువల కోసం పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే

- టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దయ్యపు రాము



**వీపనగండ్ల, జనవరి 3, (జనంసాక్షి):** మానవత విలువల కోసం మహిళ అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన మహిళ సావిత్రిబాయి పూలే అని టిఎస్‌యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి దయ్యపు రాము అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయురాలను సన్మానించారు.

## చారకొండలో జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- చారకొండ తాసిల్దార్ సునీత



**చారకొండ, జనవరి 3, (జనంసాక్షి):** సంచలన కథనాలతో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాదరణ పొందుతున్న జనంసాక్షి దినపత్రిక 2025 క్యాలెండర్‌ను మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సునీత ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ జనంసాక్షి దినపత్రిక కొత్త వరవడితో ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజల ముందు ఉంచి మరిన్ని కథనాలతో దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య గౌడ్, చారకొండ మండల జనంసాక్షి రిపోర్టర్ ఎర్ర రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, ఆర్ఐ భరత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు రాజు, శ్రీనివాస్, సుమతమ్మ, వందన, తదితరులు పాల్గొన్నారు.

## చారకొండలో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



**చారకొండ, జనవరి 3, (జనంసాక్షి):** చారకొండ మండల కేంద్రంలో జెడ్పి ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను చారకొండ ఎంఈఓ ఝాన్సీరాణి, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కమలాకర్ రావు, జిహెచ్ఎం భగవాన్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు.పిఆర్టియు మండల అధ్యక్షుడు జంగు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ప్రతినిధులు సత్యనారాయణ, గీతా, ప్రశాంత్, రజిని, నిర్మల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దడవాయి సంఘం అధ్యక్షులుగా ఎం. వెంకటేష్



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట మార్కెట్ యార్డులో పనిచేస్తున్న దడవాయిలు శుక్రవారం నాడు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మార్కెట్ యార్డులో పని చేస్తున్న 30 మంది దడవాల సంఘం అధ్యక్షులుగా ఎం.వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాస్ కార్యదర్శిగా కే రమేష్ ఈ కార్యక్రమంలో దడవాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు అమ్మాయిలకు అర్జున అవార్డులు అపూర్వం

- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి



**వనపర్తి, జనవరి 03, (జనంసాక్షి):** ఇద్దరు తెలుగు అమ్మాయిలకు అర్జున అవార్డులు రావడం అపూర్వమే కాకుండా అపురూప ఘట్టమని మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కొనియా డారు. మన తెలుగు రాష్ట్రల అమ్మాలు పార దీప్తి జివాంజికి, యర్రాజి జ్యోతికి అర్జున అవార్డులు దక్కడం భారతీయ క్రీడాకారులందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో హోర్డిల్స్‌కు అర్హత సాధించిన తొలి భారతీయ క్రీడాక్రారిణిలుగా గుర్తింపు పొందారని ,2023 ఆసియా క్రీడల్లో రజతం, ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణం. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలంటూ అభినందనలు రావుర చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## సావిత్రి బాయ్ పూలే అందరికీ ఆదర్శం



**పెబ్బేరు, జనవరి 3, (జనంసాక్షి):** సావిత్రి బాయ్ పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు పుర పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ప్రైమరీ స్కూల్లో సావిత్రి పూలే జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని బాల బాలికలు మంచిగా చదువుకోవాలని కొనియాడారు.

## చీలపల్లి తండాలో కార్టెన్ సర్చ్



**ఝరాసంగం, జనవరి 3, (జనంసాక్షి):** మండల పరిధిలోని చీల్లపల్లి తండాలో శుక్రవారం ఉదయం జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కార్టెన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను సీజ్ చేశారు. మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనాలకు పత్రాలను కలిగి ఉండాలన్నారు. నేరాలకు పాల్పడకుండా, సమాజంలో మంచి పేరును తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు హనుమంతు, ఎస్సైలు నరేష్, రాజేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను ప్రారంభించిన కౌన్సిలర్ లక్ష్మి బిక్షపతి



**నర్సాపూర్, జనవరి 3, (జనంసాక్షి):** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక కౌన్సిలర్ పంబాల్ల లక్ష్మి బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మిస్తున్నట్టు ఆమె తెలిపారు. అనం తరం వార్డు ప్రజలు కౌన్సిలర్ లక్ష్మి బిక్షపతిని సన్మానించారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు రంగవల్లులు

- విజయవంతమైన ముగ్గుల పోటీలు



**నాగర్ కర్నూల్, ఆర్సీ, జనవరి 3, (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ శుక్రవారం వాసవి క్లబ్ మరియు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. 58 మంది మహిళలు విద్యార్థులు పోటీలలో పాల్గొనగా ప్రథమ బహుమతి రజిత, రెండవ బహుమతి శ్రావణి, మూడో బహుమతి మమతలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందించారు.

## మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే : నీలం మధు



**పటాన్చెరు, జనవరి 3, (జనంసాక్షి):** మహిళల సమానత్వం కోసం వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**నర్సాపూర్, డిసెంబర్ 3, (జనంసాక్షి):** నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. అలాగే మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే, జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు.

**నర్సాపూర్ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే జయంతి**

నర్సాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.దామోదర్, వైస్ ప్రిన్సిపాల్ సమీరనాజ్ నిన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**హత్నూర, జనవరి 3, (జనంసాక్షి):** తొలి మహిళా ఉపాధ్యాయిని,మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల మండల కేంద్రమైన హత్నూర, సాదుల్ నగర్ తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణ, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లిగారి సాయికుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయినిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళోద్ధరణ కోసం సమాజంలోని నాటి కట్టుబాట్లను ఎదిరించి మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని వారు కొనియాడారు.

## విద్యా రంగానికి వన్నె తెచ్చిన సావిత్రిబాయి పూలే

- పూలె జన్మదినం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటన
- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి




**సంగారెడ్డి ప్రతినిధి , జనవరి 03, (జనంసాక్షి):** సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు వన్నె తెచ్చారని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదిన పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు.

## నంగునూరు మండల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నంగునూరు, జనవరి 3, (జనంసాక్షి):** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం ఎస్జీటీయూ నూతన సంవత్సర క్యాలెండర్ నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు నందుఆ విష్కరించడం జరిగింది. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్జిటీయు నంగునూరు మండల అధ్యక్షుడు బాలకిషన్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్‌జిటియు ఏర్పడినదని, ప్రతి ఉపాధ్యాయుడు ఎస్జీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దార్ శ్రీనివాస్



**నర్సాపూర్, డిసెంబర్ 3, (జనంసాక్షి):** మెదక్ కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాకలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ నగేష్‌లను కలిసి నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ మహేష్‌లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లి విరియాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 3, (జనంసాక్షి):** నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు వెల్లివిరియాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, సంబంధిత కలెక్టరేట్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎస్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు.



# వైఎస్సార్ విజన్ ఉన్న గొప్ప నాయకుడు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో సంగారెడ్డికి ఐఐటి వచ్చిందని గుర్తు చేశారు. వైఎస్సార్ విజన్ ఉన్న గొప్ప నాయకుడు అని ప్రశంసించారు. ఐఐటీ హైదరాబాద్ కేవలం విద్యాసంస్థ మాత్రమే కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని కొనియాడారు. తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారుస్తామని చెప్పారు. 2030 నాటికి 2వేల మెగావాట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడతామని వెల్లడించారు. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీతో సింగరేణి ఒప్పందం సంతోషకరమైన విషయమని చెప్పారు. తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చుతాం ఐఐటీ హైదరాబాద్ ఒక విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్రబిందువు అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణలు, అద్భుతమైన పనితీరుకు చిరునామా ఐఐటీ హైదరాబాద్ అని మెచ్చుకున్నారు. ఇది కలల కర్మాగారం అని పొగిడారు. ఐఐటీ హైదరాబాద్‌లో ఇప్పటివరకు 11,500 పరిశోధనా ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు, స్టార్టప్‌ల ద్వారా ఏకంగా రూ.1,500 కోట్ల ఆదాయం పొందిందని, ఇది చాలా అభినందనీయమైన మార్పు అని ఆయన వ్యాఖ్యానించారు. ఐఐటీ హైదరాబాద్ నిర్మాణం, అభివృద్ధిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని, ఆయన సీఎంగా ఉన్నప్పుడే పునాదులు పడ్డాయని భట్టి విక్రమార్క గురు_్తచేశారు. నాడు తాను ఎమ్మెల్సీగా ఉండి భాగస్వామిని అయ్యానని, అది తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఆయన వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలోని ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో 'ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్'ను శుక్రవారంప్రారంభించారు. దేశ పురోగతిలో ఐఐటీల పాత్ర చాలా కీలకమని, ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదని, దేశ నిర్మాణానికి వేదికలు అని పేర్కొన్నారు. 2030 నాటికి 2 వేల మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా పెట్టు బడులు పెడతామని ఆయన చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్‌పై కూడా ఇన్వెస్ట్‌మెంట్లు పెడతామని ఆయ న వెల్లడించారు 2030 నాటికి రెండు వేట మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే తమ లక్ష్యమని స్పష్ట ం చేశారు. ఐఐటి హైదరాబాద్ క్యాంపస్‌లో ఆస్ట్రే లియా-ఇండియా క్రిటికల్ మినరల్ రీసెర్చ్ హబ్ వర్క్‌షాప్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఆవిష్కరణలకు కేంద్ర బిందువు అని ప్రశంసించారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు

- ఈ నెల 5న గోదా రంగనాథ కళ్యాణోత్సవం
- పులిమామిడి రాజుకు ఆహ్వానం



**సదాశివపేట, జనవరి 3, (జనంసాక్షి):** సదాశివపేట మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన వెంకటాచల దివ్య క్షేత్రంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమాలకు హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పులి మామిడి రాజుకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వేడుకలను ఈనెల 10 శుక్రవారం ఉదయం 4 గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ, 5 గంటలకు గరుడ సేవ, వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం, ప్రతేక అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటములు భజనలు, పల్లకి సేవలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 12న ఆదివారం ఉదయం 11 గంటలకు గోదా రంగనాథ కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.

## సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు

- జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి):** సావిత్రిబాయి పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

## టిజిఆర్ఎస్ఏ కార్యవర్గ సమావేశం



**ఝరాసంగం, జనవరి 3, (జనంసాక్షి):** మండల తహసిల్దార్ కార్యలయంలో శుక్రవారం టిజిఆర్ఎస్ఏ సంగం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సభ్యులను సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్,ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, తహసిల్దార్ తిరుమల రావు, కార్యవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## గౌడజన సంఘము అధ్యక్షుడిగా ప్రవీణ్ గౌడ్?

- రాష్ట్ర సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు





**పాపన్నపేట, జనవరి 03, (జనంసాక్షి):** గౌడజన హక్కుల పోరాట సమితి పాపన్నపేట మండల అధ్యక్షుడిగా క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా కుర్తివాడ ప్రసాద్ గౌడ్?, ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్ ఎకగీవ్రంగా ఎన్నికైయ్యారు. ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గాగౌడ్ సమక్షంలో శుక్రవారం మండల నూతన కమిటిని నియమించారు. మండల వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా మల్లంపేట మచ్చెంధర్ గౌడ్, కార్యదర్శి సాయిబాబా గౌడ్, కోశాధికారి దున్న సాయిప్రశాంత్ గౌడ్ నియమాకం జరిగింది. ఈసందర్బంగా రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు, సంఘముకు పాపన్నపేట సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నమోదుకు రెండు రోజుల గడువు

- మండల అభివృద్ధి అధికారి సుధాకర్

**ఝరాసంగం, జనవరి 3, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నమోదుకు రెండు రోజుల గడువు మాత్రమే ఉన్నట్లు స్థానిక ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లను నమోదు చేసుకోకపోతే ఈనెల 4, 5వ తేదీలలో చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యదర్శుల వద్దకు వెళ్లి నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఆడ బిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసే మహనీయురాలు సావిత్రి బాయ్ పూలె



**చిన్న శంకరంపేట్, జనవరి 3, (జనంసాక్షి):** పాఠశాలలో ఈరోజు సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులు, కవిత, లత, అంగన్వాడీ టీచర్స్ స్వప్న, వసంత లను సన్మానించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రనువిద్యార్థులకు తెల్పనైనది.

## న్యాల్ కల్‌లో సావిత్రి బాయి పూలేకు ఘన నివాళి



**న్యాల్ కల్, జనవరి 03, (జనంసాక్షి):** సావిత్రి బాయి పూలే జయంతి, రాష్ట్ర మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకొని న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సచ్చితానంద రెడ్డి, పాఠశాల అధ్యక్షురాలు మల్లేశ్వరి, జాతీయ మహిళా హక్కుల సంఘం మండల అధ్యక్షుడు బి.నవీన్ కుమార్, సందీప్ కుమార్ ల ఆధ్వర్యంలో సావిత్రి బాయి జయంతి, కష్ట మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో శశికళ, శ్రీనివాస్, సునీత, విజయలక్ష్మి, భవాని, జ్యోతి, జైపాల్ రెడ్డి, మొగులయ్య, రాము, శ్రీనివాస్, ధనరాజ్, స్థానిక యువకులు శివ, సాయి, అశోక్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు నేడు చివరి రోజు : ఎంపీడీఓ రాజశేఖర్



**న్యాల్ కల్, జనవరి 03, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకొని అంతర్జాలంలో ఎవరైతే నమోదు చేసుకోని మిగిలి ఉన్న వారు ఈ నెల 4, శనివారం సాయంత్రం వరకు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ రాజశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడుతున్న అధికారులు నేరుగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి సమాచారాన్ని సేకరించినున్నట్టు తెలిపారు. నిర్దేశించిన తేదీ లోపు నమోదు చేసుకోని ఎడల తిరిగి చేసుకునే అవకాశం ఉండదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# భక్తజనంతో కిటకిటలాడిన రేజింతల్ స్వయంభూ క్షేత్రం..!

- దర్శించుకున్న కర్ణాటక మంత్రి, ఎంపీ, ఖేడ్ ఎమ్మెల్యే..!
- హెూమ సమాప్తితో ముగిసిన శత చండీ యాగం..!

**న్యాల్‌కల్, జనవరి 3 (జనంసాక్షి) :** స్వయంభూగా కొలువుదీరి, దక్షిణ ముఖద్వారంతో భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ కాణిపాక చిత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సిద్ది వినాయక క్షేత్రం భక్తజనంతో కిట కిటలాడింది. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి చందన వదనుడిని దర్శించుకున్నారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ శ్రీ సిద్ది వినాయకుని 225వ జయంతోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే, బీదర్ ఎంపీ సాగర్ ఖంద్రే, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు దర్శించుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం మహాప్రసాదాన్ని అందజేశారు.



వేద మంత్రోచ్చారణల మధ్య శత చండీయాగం..! జయంతోత్సవంలో భాగంగా యాగ మండపంలో పదుల సంఖ్యలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దాదాపు 400కు పైగా దంపతులు మహా చండీయాగాన్ని నిర్వహించారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు చండీయాగం, పూర్ణాహుతి, హెూమ సమాప్తి, మహా నైవేద్యం, మహా మంగళహారతి, తదితర కార్యక్రమాలను చేపట్టారు. హెూమ సమాప్తి అనంతరం భక్తులు సిద్ది వినాయకుని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తుల కోసం ప్రత్యేకంగా ఉచిత, శీఘ్ర దర్శనాలను ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్‌కు చెందిన పలువురు భక్తులు పాదయాత్రగా ఆట, పాటలతో భజనలు చేస్తూ





జయంతోత్సవాల్లో పాల్గొని సిద్ది వినాయకుని దర్శించుకున్నారు. ఈ నెల 4న వినాయకునికి అభిషేకం, ధనం కళ్యాణోత్సవం, మహా మంగళ హారతితో జయంతి ఉత్సవాలు పూర్తి కానున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరక్కుండా ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రతను ఏర్పాటు చేశారు.

## మంత్రి దామోదర రాజనర్సింహకు ఆహ్వానం

- రేపు వీరశైవ లింగాయత్ సమాజం ప్రమాణ స్వీకారం హాజరుకానున్న ప్రముఖులు
- సమాజం నూతన జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 3 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి జే ఆర్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి రాష్ట్ర వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు ఆహ్వానించడం జరిగిందని నూతన అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తెలిపారు.



శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఆహ్వాన పత్రికలు చేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ఆదివారం సంగారెడ్డి లో ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర, జిల్లా నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. వీరశైవ లింగాయతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో పిల్లోడి సతీష్, నవీన్ రామోజీ, మహిళా అధ్యక్షురాలు అరుణ, మహిళ ప్రధాన కార్యదర్శి శారద, వసంత పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ సర్కార్

- రాష్ట్ర ప్రజలను మోసగించడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు దొందూ దొందే
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**వనపర్తి క్రైమ్, జనవరి 3 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రజలను మోసగించడంలో బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ లు రెండు పార్టీలు ఒకటేనని దొందు దొందేనని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బిజెపి వనపర్తి జిల్లా సంస్థాగత ఎన్నికల కార్యశాల2025 బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా, గోవా, ఈశాన్య భారతంలో బీజేపీ ముఖ్యమంత్రులు 25 యేళ్ళు,20 యేళ్ళు,15,10 యేళ్ళు నిర్విరామంగా పాలన కొనసాగిస్తున్నారంటే బిజెపి పార్టీ బూత్ కమిటీ మండల జిల్లా రాష్ట్ర ,జాతీయ కమిటీల అనుసంధానంతో సాధ్యమైందని అన్నారు. 140 ఏళ్ల చరిత్రగల కాంగ్రెస్ పార్టీ , ఇతర పార్టీలకు ఈ



అవకాశం దక్కపోవడానికి కారణం కేవలం కార్యకర్తల అనుసంధానమే కారణమని పేర్కొన్నారు. స్వతంత్ర భారతావనిలో మునుపెన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో అత్యుత్తమైన విదేశీ దౌత్య విధానం పట్ల ప్రపంచంలోని ముస్లిం, క్రైస్తవ, యూరోప్ యూనియన్ లాంటి దేశాలు భారత్ లో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నారని, ఐక్యరాజ్యసమితి ఆమోదం మేరకు ప్రపంచ దేశాలలో జూన్ 21 ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామంటే అది కేవలం బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ఘనత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీలు, కేసులు, విచారణ పేరిట కాలయాపన తప్ప ఆరు గ్యారెంటీల మాటున ఇచ్చిన 420 హామీలు అమలు కాక రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై తీసుకున్న చర్యలు మూడు అడుగుల ముందుకు ఏడు అడుగులు వెనక్కి చందాన జరుగుతున్నదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే పదేళ్ల బిఆర్ఎస్ సంవత్సర కాంగ్రెస్ పాలన దొందు దొందే అన్న చందాన ఉన్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన పూర్తిస్థాయి మంత్రివర్గం నియమించని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని,రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని చేతులు మాత్రం గడపలు దాటలేదని దాటట్లేదని అన్నారు. కార్యక్రమంలో సంస్థాగత బిజెపి జిల్లా రిటర్నింగ్ అధికారి రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, ఓబీసి మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్, యువమోర్చా కదిరే మధు, జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దిరాజు, బోయల రాము, మనివర్ధన్, ముప్పూరి చెన్నయ్య, అశ్విని రాధ, రాజశేఖర్ గౌడ్ ,ఎండి ఖలీల్, రవి నాయక్, పట్టణ, మండల అధ్యక్షులు బచ్చు రాము, సంద వెంకటేష్, కావలి తిరుపతయ్య, బుచ్చిబాబు గౌడ్, తిరుపతిరెడ్డి, అజయ్ గౌడ్, విష్ణువర్ధన్, కంచి ఆంజనేయులు, నారాయణ, రాయన్న, నవీన్ చారి, విజయసాగర్, ఎద్దుల రాజు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా..

**చిన్నశంకరంపేట, జనవరి 3 (జనంసాక్షి)**



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష సమ్మె వద్దకు వచ్చిన మద్దతుకు సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, శుక్రవారం 25వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, పార్టీలకతీతంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు వారి డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని సమ్మె చేస్తున్న ఉద్యోగులకు హామీ ఇచ్చారు. న్యాయమైన డిమాండ్ల కొరకు ఉద్యోగులు చేస్తున్న సమగ్ర శిక్ష సరైందేనని, మీ సమస్యలు మా సమస్యలుగా ప్రజల సమస్యలు ప్రజా ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ సమగ్ర శిక్ష అధ్యక్షులు ఆకుల రాజు మహమ్మద్ పాషా ష సంపత్ తోపాటు తదితరులు ఉన్నారు

## సావిత్రిబాయి పూలేకు సీనియర్ సిటిజన్స్ నివాళులు



**చేర్యాల, జనవరి 3 (జనంసాక్షి)**

సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండు వద్ద నందిని ఫోటో స్టూడియో యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల ప్రాంత సీనియర్ సిటిజన్స్ కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు పందిళ్ళ నర్సయ్య మాట్లాడుతూ.. మహిళలకు విద్యను నిషేధించిన కాలంలో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొని స్త్రీలకు విద్యను అందించిన మొట్ట మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. నిరక్షరాస్యులైనటువంటి మహిళా లోకాన్ని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయురాలై అనేకమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది విద్యను విస్తరింప చేశారని, వితంతు బాల్య వివాహాలను నిర్మూలించి సంఘసంస్కర్తగా కీర్తి ప్రతిష్టలు గడించారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ బొలగం సత్యనారాయణ గౌడ్, బొమ్మగోని అంజయ్య గౌడ్, సింగీతం రామచంద్రారావు, కందుకూరి సిద్ది లింగం, అందే అశోక్, ఇప్పకాయల పవన్, మీస పార్వతి, మీస సత్యనారాయణ, ఘనపురం యాదయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, విద్యార్థులు నందిని, రాజ్ నందన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యకు సావిత్రీ బాయి పూలే కృషి

**పాపన్నపేట, జనవరి 3 (జనంసాక్షి)**



మహిళలు చదువుకోవాలంటే భయపడాల్సిన పరిస్థితి నుండి ఆనాటి సమాజంతో పోరాడి భారత మహిళా లోకానికి విద్య,స్వేచ్ఛ స్వాతంత్య్రాన్ని ఇచ్చిన మహనీయురాలు సావిత్రీ బాయి పులె అని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా పేర్కొన్నారు.శుక్రవారం పాపన్నపేట శ్రీవిద్య పాఠశాలలో ఆమె 194 వ జయంతిని అట్టహాసంగా జరుపుకున్నారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు.జీవిత కాలం సమాజం కోసం సావిత్రి బాయి పులె చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.